తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
13 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :



## భద్రాద్రి జిల్లాలో భారీగా
# గంజాయి స్వాధీనం

**2కోట్ల 50లక్షల గంజాయి సీజ్**

**గంజాయితో పాటు కంటైనర్ రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 13 జనంసాక్షి.** అశోక్ లేల్యాండ్ కంటైనర్ లో 2కోట్ల 50లక్షల రూపాయల విలువైన ప్రభుత్వం నిషేధించిన గంజాయి తరలిస్తుండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ అధికారులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ వివరాలను వెల్లడించారు. మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు లారీ కంటైనర్లో ప్రభుత్వ నిషేదిత గంజాయిని భద్రాచలం నుండి కొత్తగూడెం ఖమ్మం మీదుగా రాజస్థాన్ లోని జైపూర్ కి అక్రమ రవాణా చేస్తున్నారని పోలీసులకు సమాచారం ఉందని తెలిపారు. పక్కా సమాచారం మేరకు సోమవారం సిసిఎస్ పోలీస్ అధికారులు, సుజాతనగర్ ఎస్సై రమాదేవి తన సిబ్బందితో కలిసి సంయుక్తంగా సుజాతనగర్ మండలం వేపలగడ్డ గ్రామం పరిధిలో గల అన్నపూర్ణ బేకరీ వద్ద వాహన తనిఖీలు చేపట్టగా అశోక్ లేలాండ్ కంటైనర్ కొత్తగూడెం నుండి ఖమ్మం వైపుగా వస్తుండగా అనుమానంతో పోలీసులు ఆపినట్లు పేర్కొన్నారు. కంటైనర్ ను తనిఖీ చేయగా అందులో 96 ప్రభుత్వ నిషేదిత గంజాయి ప్యాకెట్లను గుర్తించడం జరిగిందని తెలిపారు. 499 కేజీలు కలిగిన దీని విలువ సుమారుగా రూ.2,50,00,000 ఉంటుందని అన్నారు. ప్రభుత్వ నిషేదిత గంజాయిని స్వాదీనం చేసుకోవడంతోపాటు గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న జగదీశ్ దయారాం పాటిల్, సంజు కుమార్ ను అదుపులోకి తీసుకోవడం జరిగిందని వీరిద్దరిపై కేసు నమోదు చేసి కోర్ట్ కి తరలిస్తున్నట్టు తెలియజేశారు. మరో ఇద్దరు అమిత్ రోహిదాస్ పాటిల్, హరి పరారీలో ఉన్నట్లుగా తెలిపారు. పట్టుబడిన వ్యక్తులకు చాలా కాలం నుండి గంజాయి బిజినెస్ చేస్తున్నట్లుగా చెప్పారు. కంటైనర్, రెండు




సెల్ఫోన్లను స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇట్టి గంజాయిని నేరస్తులను పట్టుకోవడంలో సహకరించిన సిసిఎస్ సీఐ రమాకాంత్ ని, ఎస్సైలు ప్రవీణ్, రామారావు వారి సిబ్బందిని, సుజాతనగర్ ఎస్సై రమాదేవిని వారి సిబ్బందిని ఈ కేసు విచారణాధికారి చుంచుపల్లి సర్కిల్ సిఐ వెంకటేశ్వర్లు, వారి సిబ్బంది మరియు కేసు పర్యవేక్షణ అధికారి కొత్తగూడెం డి. ఎస్పీ అబ్దుల్ రహమాన్ లను అభినందించారు.

# బాణాసంచా విక్రయానికి అనుమతులు తప్పనిసరి

## ప్రజల భద్రత పోలీసుల ముఖ్య విధి

## ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** దీపావళి పండుగను పురస్కరించుకుని బాణసంచా విక్రయానికి సంబంధించిన అధికారుల నుండి అనుమతులు తీసుకోవడం తప్పనిసరి అని జిల్లా ఎస్పీ కె.నరసింహా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు సూచించిన ప్రదేశాల్లోనే క్రాకర్స్ విక్రయించాలని, అనుమతి లేకుండా ఇతర ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేయడం నిషిద్ధమని తెలిపారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకర సంఘటనలను నివారించడంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.బాణాసంచా తయారీదారులు, సరఫరాదారులు, విక్రయదారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరపవద్దని స్పష్టం చేశారు.అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేస్తే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు ప్రకారంగా కఠిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు. క్రాకర్స్ విక్రయదారులకు పలు సూచనలు చేశారు.సంబంధిత అధికారుల నుండి ముందుగా అనుమతి పొందాలని,కేవలం గుర్తించిన ప్రదేశాల్లోనే విక్రయం చేయాలన్నారు.భద్రతా ప్రమాణాలు పాటిస్తూ,క్యూ పద్ధతి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు.నిబంధనలకు మించి ఎక్కువ ధరలకు అమ్మవద్దన్నారు. టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పాలని,జన రద్దీగల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదన్నారు.దుకాణాల మధ్య కనీస దూరం పాటించాలన్నారు.అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచాలని,విద్యుత్ లైన్ల దగ్గర బాణాసంచా నిల్వ చేయ రాదన్నారు. చిన్నపిల్లలు విక్రయంలో పాల్గొనరాదని సూచించారు. జిల్లా ప్రజలందరూ ప్రమాదాలకు దూరంగా, ఉత్సవాలు సురక్షితంగా, శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.




## చిరుత పులి గోర్లు తస్కరించిన
# వ్యక్తికి జైలు శిక్ష

అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 13 (జనంసాక్షి) కొత్తగూడెం లీగల్: చనిపోయిన చిరుత పులి గోర్లు తస్కరించిన వ్యక్తికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ, కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. సాయి శ్రీ సోమవారం తీర్పు వెల్లడించారు.కేసు వివరాల ప్రకారం... చంద్రుగొండ మండలం అబ్బుగూడెం బీట్ పరిధిలోని కంపార్ట్మెంట్ నంబర్ 35 (బి%-%2) ప్రాంతంలో 2016 జూలై 3న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం. రమేష్‌బాబు వ్యక్తిగత సమాచారం ఆధారంగా తన సిబ్బందితో అక్కడికి వెళ్లారు. ఆ సమయంలో అటవీ ప్రాంతంలో ఒక చిరుత పులి మృతదేహం కనబడింది. దానికి గోర్లు కోసి తీసుకెళ్లినట్లు గుర్తించిన ఫారెస్ట్ అధికారులు సమీప ప్రాంతంలో వెతికినప్పుడు

మిగతా 2లో

# రైతులెవరూ అధైర్య పడవద్దు..

## తడిచిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది: నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట, అక్టోబర్ 13 (జనంసాక్షి)** ఆకాల వర్షం కారణంగా తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ అధైర్య పదొద్దని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం మండలంలోని దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ గ్రామాల్లోని ఐకెపి కేంద్రాల్లో తడిచిన వరి ధాన్యాన్ని ఆర్డీవో శేఖర్ రెడ్డి , తహసిల్దార్ లాల్ బహుదూర్ శాస్త్రి, వివిధ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తడిచిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. రానున్న రోజుల్లో వర్షాలు ఇంకా ఉన్నాయి కాబట్టి, ధాన్యం కొనుగోలు అయ్యే వరకు రైతులు జాగ్రత్త పడాలని సూచించారు. పంట నష్ట వివరాలు అధికారులు సర్వే చేస్తున్నారని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి , సింగల్ విండో చైర్మన్ బిక్షం రెడ్డి , గంగుల వెంకట్ రాజిరెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి రవిచంద్ర, కాంగ్రెస్ నాయకులు గోదాసు పృథ్వీరాజ్, పట్టణ అధ్యక్షులు జమీరుద్దీన్, గాదె శోభారాణి, వనం చంద్రశేఖర్, కూనూరు కృష్ణగౌడ్, సాల్వేరు లింగం తదితరులు పాల్గొన్నారు.





## యాదవ్ బిడ్డకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినందుకుముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు

- యాదవ సంఘం రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు
- యాదవ్ బిడ్డకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినందుకు నవీన్ యాదవ్‌ను అభినందించిన మల్లి బాబు యాదవ్
- చిన్న శ్రీశైలం,నవీన్ యాదవులను సన్మానించిన మల్లి బాబు యాదవ్





**కామేపల్లి,అక్టోబర్ 13 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించబడిన నవీన్ యాదవ్ ను ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్,జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తూరు సింహాద్రి యాదవ్ హైదరాబాదులోని వారిస్వగృహంలో కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. యాదవుల ప్రతినిధిగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రికార్డు స్థాయిలో అత్యధిక మెజారిటీతో గెలవాలని, యాదవులమంతా రాజకీయాలు, పార్టీలు వర్గాలకుతీతంగా అందుకు సహకరిస్తామని నవీన్ యాదవ్ కు భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నవీన్ యాదవ్ తండ్రిగారైన చిన్న శ్రీశైలం యాదవ్ ను కూడా కలిశారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల వారి పక్షపాతి అని మరొకసారి రుజువైందని, నిరంతరం సామాజిక సేవలో,నిత్యం ప్రజలతో మమేకమై అన్ని వర్గాలతో ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల తో పాటు ముస్లిం మైనార్టీ వాళ్ళతో కూడా సంబంధాలు కలిగిన నవీన్ యాదవ్ కు టికెట్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని హర్షం ప్రకటించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న తరుణంలో బీసీ బిడ్డకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలుపుకుంతున్నట్లు తెలిపారు.17 వ తారీఖున జరిగే నామినేషన్ కార్యక్రమంకు ఖమ్మం జిల్లా నుండి యాదవులు భారీఎత్తున పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరావు,మొరిమేకల కోటయ్య,తుప్పాతి రవి,రాజు యాదవ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిరుత పులి గోర్లు తస్కరించిన వ్యక్తికి జైలు శిక్ష

మరో చిరుత పులి కూడా మృతదేహంగా కనుగొన్నారు.ఈ ఘటనపై రామవరం రేంజ్ ఆఫీసర్ జి. మధుసూదన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో ముద్దాయిలు రెండు మేకలు కనబడకపోవడంతో అడవిలో వెతుకుతూ, చిరుత పులులు వాటిని చంపేశాయని భావించి, మోనోక్రోటోఫాస్ అనే విషమందును మేకలపై ప్రయోగించినట్లు తేలింది. ఆ మేకలను తిన్న రెండు చిరుత పులులు చనిపోయాయి.తదుపరి దర్యాప్తులో మొదటి చిరుత పులి యొక్క నాలుగు కాళ్ల గోర్లు మరకల లక్ష్మారెడ్డి వద్ద నుండి రికవరీ చేశారు. ఈ కేసులో అబ్బుగూడెం గ్రామానికి చెందిన భూష సత్యం, పోతిని మంగయ్య, బుస హనుమంతరావు, కర్రీ ఆశయ, మరకల లక్ష్మారెడ్డి, మిడియా లక్ష్మయ్యలపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సమయంలో మిడియా లక్ష్మయ్య మరణించగా, మిగతా ఐదుగురిపై నేరం రుజువు కాలేదు.అయితే, మరకల లక్ష్మారెడ్డి నేరం చేసినట్లు రుజువడంతో ఆయనకు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.కేసులో ప్రాసిక్యూషన్ తరఫున నాగలక్ష్మి , విశ్వశాంతి లు వాదనలు వినిపించగా, కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్.ఐ. ఆర్. ప్రభాకర్, కోర్టు లైజాన్ ఆఫీసర్ శ్రీనివాస్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కల్పనాలు సహకరించారు.

## తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

### మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్

**రామన్నపేట, అక్టోబర్ 13 (జనంసాక్షి):** అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ అన్నారు. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ఐకెపి కేంద్రాలలో తడిచిన ధాన్యాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్లో ఆరబోసిన వరి ధాన్యం పూర్తిగా తడిసిపోయాయి. ఒక్క రైతు ఐదు నుంచి పది క్వింటాళ్ల వరకు వడ్లు నష్టపోయారు. ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు.పత్తి పంటలు నేలమట్టం కావడం వల్ల రైతులు తీవ్రమైన ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. నష్టపోయిన రైతుకు ప్రభుత్వం 50,000 ఆర్థిక సాయం అందించాలని, తక్షణ సహాయంగా రైతులకు 10,000 తాత్కాలిక సాయం అందించా



లన్నారు.అధిక వర్షాల కారణంగా పాడైన పచ్చి ధాన్యాన్ని ప్రభుత్వం క్వింటాలుకు 2,390 చొప్పున కొనుగోలు చేయాలి.ప్రతి రైతుకు తార్పాలిన్ సదుపాయం తక్షణమే ప్రభుత్వం అందుబాటులో ఉంచాలి.మండల వ్యాప్తంగా అధికారుల ద్వారా తక్షణ సర్వే నిర్వహించాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ నాంపల్లి లింగయ్య, గ్రామ కార్యదర్శి నరసింహా, నాయకులు కర్రె శ్రీనివాసులు, దండిగా నాగరాజు, మాదాసు రమేష్, దండిగ రమేష్, కళ్లెం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజే అబ్దుల్ కలాం రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు అభినందనలు

### తెలిపిన జిల్లా ట్రస్మా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేష్

**భువనగిరి, అక్టోబర్ 13(జనంసాక్షి)** లీడ్ ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 20 25 గాను యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఎనిమిది మంది ని సెలెక్ట్ చేయడం జరిగిందని లీడ్ ఇండియా ఫౌండేషన్, ట్రస్మా రాష్ట్ర శాఖ సంయుక్తంగా తెలియజేసిందని జిల్లా ట్రస్మా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, స్థానిక దేదీప్య హై స్కూల్లో జరిగిన జిల్లా ట్రస్ట్ మా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూడాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశాయాలకు అనుగుణంగా పాఠశాల స్థాయి నుండి సమాజంలో మార్పులు తీసుకురాగలిగేది ఉపాధ్యాయులు అని నమ్మిన సంస్థ అబ్దుల్ కలాం ఫౌండేషన్. ఈ ఫౌండేషన్ భారతదేశం 2047 ను మార్చే మార్గదర్శకుడిగా ఉపాధ్యాయుని తయారు చేయాలనేది లక్ష్యంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలియజేశారు.అవార్డు గ్రహీతలకు ఈ నెల 15న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రధానం చేయనున్నారని తెలిపారు.మారేపల్లి మల్లారెడ్డి(మల్లికార్జున హై స్కూల్ చౌటుప్పల్)తుంగతుర్తి శేషగిరిరావు (దేదీప్య హై స్కూల్ భువనగిరి),తిరుగుడు మల్లికార్జున్ (వివేకానంద స్కూల్, రామన్నపేట) రవీందర్ రెడ్డి (మోత్కూర్),మిట్టపల్లి విజయ్ కుమార్ (ఆలేరు),మల్లం వెంకటేశం (వలిగొండ) తోటకూర యాదయ్య (సాయి ప్రశాంతి స్కూల్. భువనగిరి)వెల్దుర్తి భాగ్యలక్ష్మి (యాదగిరి గుట్ట) లకు జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం ట్రస్మ పక్షాన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, సోమిరెడ్డి, పాండు తుంగతుర్తి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను జిల్లా అధికారులు వేగ వంతంగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతా రామారావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లో ఉన్నా వాటిపై దృష్టి సారించి తక్షణం పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.భూములకు సంబంధించి 20 ఫిర్యాదులు, డిపిఓకు 6, మున్సిపల్ కమిషనర్లకు 6, స్త్రీ శిశు సంక్షేమ అధికారికి 4, ఇతర అధికారులకు 21 ఫిర్యాదు లు, మొత్తం 57 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వి.అప్పారావు, హౌజింగ్ పిడి సిదార్ధ, డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్, డిసిఓ పద్మ, డిఈఓ అశోక్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, సంక్షేమ అధికారులు దయానందరాణి, శంకర్, శ్రీనివాస్, నరసింహారావు , పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరిం టెండెంట్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆర్జేసి పూర్వ విద్యార్థి కుటుంబానికి 60వేల సహాయం అందించిన పూర్వ విద్యార్థులు

**ఖమ్మం , అక్టోబర్ 13 (జనంసాక్షి):**
ఖమ్మం నగరం లోని ట్రంక్ రోడ్ ప్రాంతం లో గల ఆర్జేసి కళాశాల పూర్వ విద్యార్థి పోలం శ్రీనివాస్ ఇటీవల మరణించగా ఆయనది పేద కుటుంబం కావడం తో కళాశాల పూర్వ విద్యార్థులు సమకూర్చిన 60వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబానికి అందజేశారు.ఈ నగదు ను కళాశాల పూర్వ విద్యార్థులు శ్రీనివాస్ కుమార్తె కు ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల చైర్మన్ గుండాల కృష్ణ చేతుల మీదుగా సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ నిరుపేద తోటి విద్యార్థి కి అండగా నిలవడం అభినందనీయ మన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్జేసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.లింగయ్య,కళాశాల పూర్వ విద్యార్థులు జగదీశ్, సూర్య,సంధ్య,శిరీష,లక్ష్మీనారాయణ,వెంకట్,సురేష్తదితరులుపాల్గొన్నారు..

## యువకుడు అదృశ్యం

**చౌటుప్పల్ అక్టోబర్ 13 (జనంసాక్షి) :**
పట్టణంలోని బంగారిగడ్డ కాలనీకి చెందిన రేణిగుంట్ల ప్రవీణ్ కుమార్ (35) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్సై రమేష్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని బంగారిగడ్డ కు చెందిన రేణిగుంట్ల ప్రవీణ్ చదువు పూర్తి చేసుకుని ఇంట్లోనే ఉంటున్నాడుఈ క్రమంలో ఈనెల 12వ తేదీ సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో అతని తండ్రి రమేష్ పనికి వెళ్లాలని ప్రవీణ్కుమార్ ను అడిగాడు. దీంతో తండ్రీ కొడుకుల మధ్య గొడవ జరిగింది. కోపోద్రిక్తుడైన ప్రవీణ్ కుమార్, బస్టాండ్ దగ్గరకు వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుండి వెళ్ళిపోయాడు.ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో వెతికారు. అయినప్పటికీ అతని ఆచూకీ లభించలేదు.ఈ మేరకు ప్రవీణ్ కుమార్ తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు ఎస్సై రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వరి పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారిణి సోములపల్లి మానస



**చింతకాని , అక్టోబర్ 13 (జనంసాక్షి)**
చింతకాని మండలంలోని పరిధిలోని గాంధీనగర్, పందిలపల్లి గ్రామాలలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశించిన వరి పొలాలను మండల వ్యవసాయ అధికారిణి సోములపల్లి మానస ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందనీ, ఈ తెగులు ఆశించినప్పుడు ఆకుల పైన పసుపు రంగు మచ్చలు ఏర్పడి, అంచుల వెంబడి అలల మాదిరిగా ఎండిపోవడం జరుగుతుందనీ, ఈ తెగులు లక్షణాలు గమ నించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలనీ సూచించారు. ఈ తెగులు పూర్తిగా నివారిం చడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించుకోవాలి అని ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంత వరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రిమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయ రాదనీ, ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును ఎకరానికి 15-20 కిలోలు వేయాలనీ, పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలనీ ,ఈవిధంగా చేయడం ద్వారా ఈ తెగులును అరికట్టవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పందిలపల్లి ఏఈఓ కార్తీక్, రైతులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

**కోదాడ,( జనం సాక్షి):**



సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణం శ్రీరంగాపురం వద్ద విజయవాడ రహదారిపై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైవే దాటుతున్న బైకును కారు వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న కర్రీ నరసయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు స్పందించి హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



## ఐకెపి కేంద్రాలలో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

**మాడ్గులపల్లి అక్టోబర్ 13 (జనంసాక్షి):**
మాడ్గులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐపేపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలును ప్రారంభించకపోవడంతో అకాల వర్షాలకు వడ్లు తడిసి వరద తాకిడికి కొట్టకపోవడం జరిగిందని. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించి రైతుల నుండి వడ్లు కొనుగోలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతుల తో మాట్లాడారు. కస్మాత్తుగా వర్షం రావడంతో ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు తడిసి ముద్దయిపోయయాని వాపోయారు .తడిసిన ధాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈవిషయమై తక్షణ మే ఉన్నతఅధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడిన ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి వెంటనే కొనుగోలు కేంద్ర ప్రారంభించాలని అధికారులకు తెలియజేశారు. సకాలంలో ఐకెపి కేంద్రాలు ప్రారంభించి ఉంటే రైతులు నష్టపోయే పరిస్థితి ఉండేది కాదని , ముందస్తు జాగ్రత్త గా ఐకెపి కేంద్రాలను ప్రారంభించి ఉంటే రైతులకు ఇంత కష్టం నష్టం జరిగి ఉండేది కాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా తక్షణమే ఐకెపి కేంద్రాలు ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఊర ఎల్లయ్య, దేవిరెడ్డి అశోక్ రెడ్డి, మల్లారెడ్డి, పుల్లెంల శ్రీకర్, సర్వారం మాజీ సర్పంచ్ మన్యం బిక్షం, గవ్వ రవి, సీతారాంరెడ్డి, కాకులవరం నాని, నరేష్, కరుణాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గాంధీజీ విద్యా సంస్థల నుండే గాంధీజీ లక్ష విగ్రహాల సేకరణ కార్యక్రమం

### డాక్టర్ కోడి శ్రీనివాసులు




**చండూరు, అక్టోబర్ 13 (జనంసాక్షి) :**
గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ స్వర్ణోత్సవాల సందర్భంగా నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ విద్యా సంస్థలలో "గాంధీజీ లక్ష విగ్రహాల సేకరణ" కార్యక్రమాన్ని గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మొట్టమొదటగా గాంధీజీ విద్యాసంస్థల నుండి పది విగ్రహాలకు గాను 15 వేల రూపాయలు అందించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, దానికి డాక్టర్ కోడి శ్రీనివాసులు కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఇక్కడి నుండి ప్రారంభించి, ప్రతి మండల ,జిల్లా కేంద్రాలలో గాంధీజీ విగ్రహాల తయారీకి అవసరమైన ఆర్థిక వనరులను సమీకరించి, లక్ష విగ్రహాల రూపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ విగ్రహాలన్నింటినీ హైదరాబాదులో నిర్వహించే ప్రత్యేక ప్రదర్శన కార్యక్రమంలో ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని అన్నారు. గతంలో మహాత్మా గాంధీ సిద్ధాంతాలు, అవగాహన సదస్సులు మరియు గాంధీజీ వేషధారణ కార్యక్రమం పేరిట గాంధీజీ నడక, నడవడిక వంటి విభిన్న కార్యక్రమాలు కూడా ఇదే ప్రాంతం నుండి ప్రారంభించి " గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు"లో చోటు సాధించి, అదే స్ఫూర్తితో ఇది మాకు సెంటిమెంట్ గా భావించి "గాంధీజీ లక్ష విగ్రహాల సేకరణ "కార్యక్రమాన్ని ఇక్కడి నుండి ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాంధేయ వాదులు, ప్రకృతి ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రతి ఒక్క సామాన్య పౌరుడు ఆర్థికంగా, నైతికంగా మద్దతు ఇవ్వాలని కోరారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం స్వదేశీ ,స్వాలంబన, స్వాభిమానంతో కూడిన జీవితం సాధించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగని, ఈ స్ఫూర్తిని మన ప్రస్తుత తరానికి రానున్న యువతకు చేరవేసే విధంగా ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని, గాంధీజీ విజ్ఞానాన్ని ఈ ఉద్యమం ద్వారా సుస్థిర అభివృద్ధి ,శాంతి, నైతిక విలువలు మరియు సామాజిక సంఘీభావం బలోపేతం కావడానికి, అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రపంచంలోనే గాంధీజీ ఎత్తైన విగ్రహం ఏర్పాటు చేసి గాంధీజీ విజ్ఞానాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి చేస్తున్న కృషికి సంఘీభావంగా ఈ లక్ష విగ్రహాల కార్యక్రమం చేపట్టినట్లు సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ట్రస్మా ప్రధాన కార్యదర్శి జి.వి. రావు, రాష్ట్ర నాయకులు పుచ్చకాయల వెంకటరెడ్డి, ట్రస్మా చండూరు, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు గొట్టిపర్తి చంద్రశేఖర్, అశోక్, పల్లె శ్రీనివాస్ గౌడ్, శిరంశెట్టి శ్రీధర్ బాబు, సరికొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో

## కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరికలు



**గుర్రంపోడు:అక్టోబర్ 13 (జనంసాక్షి):** గుర్రంపోడు మండలం చింతగూడెం గ్రామ పంచాయతీ శాఖా జిపురం గ్రామానికి చెందిన దేవరకొండ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గంగల ఓంకారం యాదవ్, పేర్ల వెంకట్ రెడ్డి, అందుగుల లింగయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం పాశంవారి గూడెం లోని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి నివాసంలో పాశం గోపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వారికి పాశం గోపాల్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా వెన్నంటి ఉండి ఆదుకుంటాన్నారు.ఈ కార్యక్రమంలో కూనూరు సైదిరెడ్డి, పోలబోని బిక్షం,పేర్ల జైపాల్ రెడ్డి, అమరవాది ఇస్తారి,బోడ సురేష్, చిర్రబోయిన వెంకటయ్య, అందుగుల వెంకటయ్య,సన్నాయి ల వెంకటయ్య,అమరవాది రమేష్,గిరి సత్తయ్య,ఆరేపల్లి శ్రీశైలం,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## అందరూ నేత్రదానానికి ముందుకు రావాలి

**మధిర, అక్టోబర్ 13 (జనంసాక్షి):** నేత్రదానం చేయటం వలన చూపులేని అందులకు చూపు వస్తుందని, అందరూ నేత్రదానానికి ముందుకు రావాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని పేర్కొన్నారు.మధిర మండల కృష్ణాపురం గ్రామం వాస్తవ్యులు వ్యవసాయ శాఖ , విశ్రాంత సహాయ సంచాలకులు శ్రీ చావ నాగేశ్వరరావు ఇటీవల మృతిచెందగా వారి నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. సోమవారం నాగేశ్వరరావు ఇష్ట బంతి పురస్కరించుకొని కుటుంబ సభ్యులను కృష్ణాపురంలోని వారి ఇంటికి వచ్చి పరామర్శించినారు. సమాజంపట్ల బాధ్యతతో, వీరు చేసిన నేత్రదానం తో ఇరువురు కార్నియా అంధులకు చూపు వచ్చిందని, ప్రతి ఒక్కరూ మరణానంతర నేత్రదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నేత్రదాత భార్య విజయకి నేత్రదాన ప్రశంసా పత్రం, జ్ఞాపిక, బ్యానర్, అందజేసి శాలువాతో మల్లు నందిని విక్రమార్క చేతుల మీదుగా నేత్ర నిధి బాధ్యులు మాధవరపు నాగేశ్వరరావు సత్కరింపచేశారు. నేత్ర శరీర దానాలపై అవగాహన సదస్సులు నిర్వహించి, దాతలను ప్రోత్సహించి, నేత్ర శరీర దానాల సమయంలో తగు సహాయ సహకారాలు అందిస్తూ కృషి చేస్తున్న, తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవరపు నాగేశ్వరరావును నందిని విక్రమార్క అభినందించారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కోనా ధని కుమార్, కర్నాటి రామారావు, కర్నాటి రామ్మోహన్రావు , గ్రామ పెద్దలు, నేత్రదాత కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.





## నాసిరకం పనులతో ప్రజా ధనం వృధా..

- కుప్పకూలిన సైడ్ డ్రైన్ చోద్యం చూస్తున్న అధికారులు..
- కమీషన్ల కు కక్కుర్తి పడి నాణ్యత లోపిస్తున్న పనులు..
- అభివృద్ధి పనుల పేరుతో ప్రజాధనం స్వాహా..





**మణుగూరు, అక్టోబర్ 13(జనంసాక్షి):** నాసిరకం సిమెంటు నాణ్యతలేని పనులతో ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని మణుగూరు సిపిఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో కూలిపోయిన మురికి కాలువ ను పరి శీలించారు. అవగాహన లేని కాంట్రాక్టర్లు నాసిరకంగా సిమెంటు నాణ్యతలేని పనులతో ఇష్టానుసారంగా నిర్మించి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో నిర్మించిన నెల రోజులకే మురికి కాలువ కుప్ప కూలింది.లక్షల్లో నిధులు మంజూరు అయితే వేలల్లో ఖర్చు పెట్టి నాసిరకం నిర్మాణాలు చేపడుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని అన్నారు.

**అభివృద్ధి పనులలో నాణ్యత లోపం**

మణుగూరు మటన్ మార్కెట్ మూల మలుపు నుండి చేపల మార్కెట్ వరకు రహదారి నిర్మాణం పనులు అస్తవ్యస్తంగా నడుస్తున్నాయని సైడ్ కాలువ నిర్మించకుండా రహదారులు నిర్మించడం ఏమిటని ప్రశ్నించారు. రూ. ఐదు కోట్లతో అభివృద్ధి పనులలో నాణ్యత లోపిస్తుందని అన్నారు. నాసిరకం నాణ్యతలేని పనులు చేస్తూ ప్రజాధనాన్ని, ప్రజలని మోసం చేస్తున్నారని ఆరోపిం చారు. అధికారులు పర్యవేక్షణ లోపంతో తూ తూ మంత్రంగా కాంట్రాక్టర్ పని చేస్తున్నారనీ అన్నారు. రహదారి విస్తరణలో నాణ్యత లోపిస్తుందని, నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడుతున్నారని అన్నారు. ఇలానే నాసిరకం పనులు కొనసాగిస్తే సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మణుగూరు పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్ కార్యవర్గ సభ్యులు ఎస్ .వి నాయుడు, ఆధర్ల రాములు, ప్రవీణ్,రంగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

**వైరా , అక్టోబర్ 13 (జనంసాక్షి)** ఖమ్మం జిల్లా సంక్షేమ అధికారి రాం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా వైరా టి జి ఆర్ ఎస్ జూనియర్ కళాశాల, నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ ఎస్ డి సమ్రీన్ మాట్లాడుతూ బాలికల హక్కులను కాపాడటం, వారి ప్రతిభను వెలుగులోకి తేవడం, సమాన హక్కులతో కూడిన సమాజాన్ని నిర్మించడం మన అందరి బాధ్యత" ఆమె అన్నారు పోషణ చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస నివారణ , బలవంతపు బాల్య వివాహాల నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. డబ్ల్యు సి డి , ఎస్ సి విభాగం సేవలు , అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించగల టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ బి రామ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు శ్రీ లక్ష్మి, జాన్ బీ, ఎస్ ఎఫ్ ఎల్ కె. సతీష్, ఎన్ యమ్ బి ఏ సమన్వయకర్త మానస,ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.




## క్రాకర్స్ షాపులకు అనుమతి తప్పనిసరి

### స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. వినోద్ కుమార్



**పినపాక, అక్టోబర్ 13(జనం సాక్షి):** పినపాక, కరకగూడెం మండల కేంద్రాల్లో దీపావళి పర్వదినం దృష్ట్యా ఏర్పాటు చేయనున్న క్రాకర్స్ షాపులపై ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులు కీలక హెచ్చరికలు జారీ చేశారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. వినోద్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం క్రాకర్స్ షాపుల ఏర్పాటు ఖచ్చితమైన నిబంధనల మేరకు జరగాల్సిందిగా స్పష్టం చేశారు.క్రాకర్స్ షాపులు నిర్వహించాలంటే కింది విధమైన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు: 1. షాపులు ఓపెన్ ఏరియాలో, అనుమతి పొందిన ప్రదేశంలోనే ఉండాలి, 2. షాప్ నిర్మాణం క్లాత్, వుడ్, టార్పాలిన్ లాంటి కాలే వస్తువులతో చేయరాదు, 3. ఎలక్ట్రికల్ వైరింగ్ నాణ్యమైనది అయి ఉండాలి. క్వాలిఫైడ్ ఎలక్ట్రీషియన్ ద్వారా మాత్రమే వైరింగ్ చేయించాలి, 4. షాపులో 2 నంబర్ డీసిపి ఫైర్ ఎక్స్టింగ్విషర్స్ ఉండాలి. అందులో ఒకటి 5 కిలోల సామర్థ్యం కలిగి ఉండాలి,5. రెండు వాటర్ బ్యారెల్స్ ఉండాలి. అందులో కనీసం ఒకటి 200 లీటర్లు ఉండాలి, 6. స్మోకింగ్ నిషేధం అని స్పష్టంగా బోర్డులు ఏర్పాటు చేయాలి. పొగతాగడాన్ని నిరోధించే చర్యలు తీసుకోవాలి, 7. స్పార్క్ వచ్చే ఎక్విప్మెంట్ వాడకూడదు, 8. 18 ఏళ్లకు తక్కువ వయస్సు గల పిల్లలను పనిలో నియమించరాదు, 9. షాప్ లోపల చుట్టూ ప్రాంతాల్లో శుభ్రత పాటించాలి,10. ప్రతి షాప్ మధ్య కనీసం 3 మీటర్ల గ్యాప్ ఉండేలా ఏర్పాట్లు చేయాలని పి. వినోద్ కుమార్ తెలిపారు. ఈనిబంధనలు పాటించకపోతే, సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని వ్యాపారులు పూర్తి సహకారం అందించాలని కోరారు.

## వ్యవసాయ విస్తరణ డిప్లమా కోర్సులో సత్యనారాయణ రెడ్డి కి బంగారు పథకం

**అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 13 (జనంసాక్షి)** రైతును రాజు చేయాలని వ్యవసాయ సూచనలు అందరకి అందివ్వాలని జిల్లాలో వున్న ఫెర్టిలైజర్స్, వెస్టిసైడ్స్,సీడ్స్ డీలర్లకు వ్యవసాయ విస్తరణ సేవల డిప్లమా కోర్స్ ను ఒక సంవత్సరం కాలంలో 48 రోజులు పాటు ఫెసిలిటేటర్ డేవిడ్ జైపాల్ రావు ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో డీలర్లకు శిక్షణ ఇప్పించి వారికి ఒక పరీక్ష నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి చుంచుపల్లి రైతు వేదిక నందు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు ఆత్మ డిపిడి సరిత హాజరు అయినారు. జిల్లా స్థాయిలో అన్నపురెడ్డిపల్లి మండలం రాజపురం గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర ఎంటర్ప్రైజెస్ డీలర్ భీమిరెడ్డి సత్యనారాయణరెడ్డి కి గోల్డ్ మెడల్ జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు ఆత్మ డిపిడి సరిత చేతులు మీదగా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మాట్లాడుతూ జిల్లా స్థాయి లో ఇప్పటి వరకు 8 బ్యాచ్ లు శిక్షణ పూర్తి చేసుకొని సర్టిఫికెట్లు తీసు కోవడం చాలా సంతోషంగా వుందని అన్నారు.ఒక సంవత్సర కాలంలో 48 రోజులు శిక్షణ నిర్వహించడం వారిలో అన్నపురెడ్డిపల్లి మండలం రాజపురం గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర ఎంట ర్ప్రైజెస్ డీలర్ భీమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఉత్తమ ఫలితాలు సాధించి గోల్డ్ మెడల్ సాధించడంతో ఆయన్ని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో రైతులు ఎక్కువ సేంద్రియ వ్యవ సాయం చేసే విధంగా డీలర్లు చూడా లని మునగ,ఆయిల్ పామ్ వంటి పంటలు ఎక్కువ సాగు చేసే విధంగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఆత్మ డిపిడి సరిత జిల్లా ఫెర్టిలైజర్స్ అధ్యక్షులు సోము సుందరం,రంజిత్ డీలర్లు వేముల నరేష్,శ్రీనివాస్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.







## తెలంగాణ తొలి మాజీ స్పీకర్ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం. అక్టోబర్ 13 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ స్పీకర్ ప్రస్తుత శాసనమండలిలో ప్రతిపక్ష నేత విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ బ్రహ్మశ్రీ సిరికొండ మధుసూదనా చారి 69 వ జన్మదిన వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, రాజకీయాలలో ఉన్నత పదవులు అధిరోహించాలని స్వర్ణకార సంఘం తరపున కోరుకుంటున్నమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వర్ణ కార సంఘం మండల అధ్యక్షులు దాసోజు వెంకటాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్ చారి,జిల్లా నాయకులు చోల్లోటి యాదగిరిచారీ, రాచకొండ యాదగిరి చారి,కట్ల భాస్కరాచారి, రాచకొండ రామ్మూర్తి చారి, వజ్రాల వెంకటాచారి, కొండపర్తి వెంకటాచారి, సంబోజు సురేష్ చారి,కూరెళ్ళ జలంధర చారి,గుంటోజు కుమార చారి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలి

### ఏఐసిసి పరిశీలకుడినీ కోరిన అన్నెపర్తి జ్ఞాన సుందర్

**తుంగతుర్తి అక్టోబర్ 13 (జనంసాక్షి)**



సూర్యాపేట డిసిసి అధ్యక్ష పదవి రేసులో తాను ఉన్నానని టీపీసీసీ అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞాన సుందర్ అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిని ఎంపిక చేయడానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన ఏఐసిసి పరిశీలకుడు శరత్ రావత్ ను కలిసి తాను జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేసులో ఉన్నానని తెలిపారు. పార్టీ కొరకు ప్రజల కొరకు 1985 నుండి నిర్విరామంగా విశ్రాంతి లేకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్నానని తెలిపారు. నాకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి పార్టీ అధినేత నాయకత్వం ఎంపిక చేస్తే పార్టీని బలోపేతం చేసి వచ్చే పార్లమెంట్ శాసనసభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

# ఆదివాసులకు న్యాయం చేయండి - చందా లింగయ్య

- భూ నిర్వాసితులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి
- బిటిపిఎస్ సిఈ బిచ్చన్నకు వినతి పత్రం అందజేసిన ఆదివాసి జేఏసీ

**మణుగూరు, అక్టోబర్ 13 (జనంసాక్షి):**
బి టి పి ఎస్ ప్లాంట్ నిర్మాణం చేపట్టకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మాజీ జెడ్పీ చైర్మన్ చందా లింగయ్య అన్నారు. సోమవారం బిటిపిఎస్ ప్లాంట్ ముందు ఆదివాసి అఖిలపక్ష ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వం ఇక్కడ ప్లాంట్ నిర్మించటం వల్ల ఉద్యోగ అవకాశాలు వస్తాయని నమ్మబలికి మోసం చేశారని అన్నారు. ఆనాడు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు రూ.5.5 లక్షల ప్యాకేజీ ఇంటికి ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని అన్ని రకాల కాంట్రాక్టు పనులను ఆదివాసీలకు ఇస్తానని హామీ ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్న అమలు చేయకపోవటం పై అధివాసిలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. జీవనోపాధి కోసం నెలకు 5000 చొప్పున ఇస్తానని విటిడిఏ (విలేజ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ) వారికి పనులు కల్పిస్తామని బయటవారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. 2021 నుంచి ఇప్పటివరకు ఆదివాసీలకు న్యాయం చేయలేదని కాలయాపన చేస్తూ మోసం చేస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో మొత్తం 1100 మంది భూములను 2675 ఎకరాలను కబ్జా చేశారన్నారు. రికార్డులు మార్చి గిరిజనేతరులకు ఉద్యోగాలు ఇచ్చి ఆదివాసీలకు అన్యాయం చేశారని అన్నారు. భూములు కోల్పోయిన నిర్వాసితులు ప్లాంట్ లోకి వెళ్లాలంటే అనుమతులు కావాలి గేట్ పాస్ కావాలి మీకు ప్లాంట్లోకి వెళ్లే హక్కు లేదని గేటు వద్ద నిలిపి వేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. సొమ్ము ఒకరిది సోకు ఇంకొకరిది అన్న చందంగా భూములు మావి ఉద్యోగాలు మీవి మేము గేటు వద్దనే ఉండాలి వారు మాత్రం ఏసీ రూములో ఉద్యోగాలు చేసుకోవచ్చా ఇదెక్కడి న్యాయమని ఆదివాసులు ప్రశ్నిస్తున్నారు. గ్రామసభలు నిర్వహించి ఆనాడు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి1/ 70 చట్టం, పీసా చట్టం ఉన్న ఏజెన్సీ ఏరియాలో ఆదివాసీలకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. అనంతరం బి టి పి ఎస్ సి ఈ బిచ్చన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోవాసం రామ కృష్ణ పొలిటికల జేఏసీచిదేం నాగేశ్వర రావు, వి టి డి ఎ ప్రెసిడెంట్ వజ్ర శ్యామ్ వైస్ ప్రెసిడెంట్, పోడియం బాలరాజు, బిక్షపతి, లింగంపల్లి రమేష్, కె .రామ్మూర్తి తుడందెబ్బ మండల అధ్యక్షుడు.. ఆదివాసి నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ రాష్ట్రం లో మద్యం నిషేధించాలి : డాక్టర్ శివ ప్రసాద్

**చౌటుప్పల్ అక్టోబర్ 13 (జనంసాక్షి)**

తెలంగాణలోని ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు,యువత మద్యాన్ని ఎక్కువ సేవిస్తూ వారి ప్రాణాలే కాకుండా ,వారి కుటుంబాలను వీధిన పడవేయడం బాధకరమని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శివ ప్రసాద్ అన్నారు.రాష్ట్రం లో దశల వారీగా పూర్తిగా మద్యం నిషేధించి,ప్రజల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు.తద్వారా క్రైమ్ రేటు, ప్రజల ఆరోగ్య,ఆర్థిక స్థితి గతులు మెరుగుపడుతాయని అన్నారు.



## షాపు ముందు పెట్టిన మోటర్ సైకిల్ మాయం

**కారేపల్లి (జనంసాక్షి):**
షాపు ముందు పెట్టిన మోటర్ సైకిల్ మాయమైన ఘటన ఆదివారం రాత్రి కారేపల్లిలో చోటుచేసుకుంది. కారేపల్లి అంబేద్కర్ సెంటర్లో కనకదుర్గ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ముందు యాజమాని నూకల శ్రీధర్ తన మోటర్ సైకిల్ నిలిపాడు. తెల్లవారి చూచే సరిగా షాపు ముందు ఉంచిన వాహనం లేక పోవటంతో ఎంత వాకబు చేసినా ఫలితం లేకుండా దీంతో బాధితుడు కారేపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశాడు.

# కార్యకర్తల కృషితోనే అత్యధిక సభ్యత్వాలు నమోదు

**మధిర, అక్టోబర్ 13 (జనంసాక్షి):**
తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కృషి అంకితభావం వల్లనే తెలంగాణలో 188000 సభ్యత్వాలు నమోదు చేయగలిగామని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ యంయల్ఎ బక్కని నర్సింహులు పేర్కొన్నారు. సోమవారం మధిర నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో జరిగిన ఖమ్మం టిడిపి పార్లమెంటరీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా దివాళా తీసిన ఆంధ్ర ప్రదేశ్ ను చంద్రబాబు ప్రస్తుతం గాడినపెట్టే పనిలో వున్నారని, త్వరలోనే తెలంగాణపై కూడా దృష్టి పెడతారని చెక్కు చెదరని కార్యకర్తల మనోబలంతో పార్టీ పునర్వైభవం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు . రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు నున్నా నర్సిరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో టిడిపి అధికార ప్రస్థానం ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభం కావాలని, ఆ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సభకు అధ్యక్షత వహించిన ఖమ్మం పార్లమెంటరీ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ సత్తుపల్లి లోని కొన్ని మండలాలు, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లు మినహా జిల్లా వ్యాప్తంగా పార్టీ కమిటీలను నియమించామని, మిగిలిన వాటికికూడా త్వరలో నియమిస్తామని చెప్పారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాపా కృష్ణ మోహన్, రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు, టిడిపి లీగల్ సెల్ బాధ్యులు మల్లెంపాటి అప్పారావు, మధిర పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు మాట్లాడారు. ఐటిడిపి రాష్ట్ర బాధ్యులు వేమూరి సునీల్, తెలుగుయువత రాష్ట్ర బాధ్యులు యలమంచిలి శివ, మండలాల టిడిపి అధ్యక్షులు దోమందుల సామేలు, మార్నీడి పుల్లారావు, చెరుకూరి చలపతిరావు. నున్నా తాజుద్దీన్, నాయకులు వంగాల రామకోటి, చట్టు వెంకటేశ్వర్లు, మేడా వెంకటేశ్వరరావు, చెరుకూరి కృష్ణారావు, ఐటిడిపి అనుమోలు సతీష్, గద్దల ప్రకాశరావు, చటారి ముసలి, వాసిరెడ్డి ప్రకాశరావు, వాసిరెడ్డి ఉపేంద్ర, వేల్పుల కొండ, వినుకొండ కృష్ణమూర్తి, యడవల్లి నాగభూషణం, నాగులంచ శ్రీనివాసరావు, మహిళా విభాగం బాధ్యులు కోనేరు రాణి, మేడేపల్లి రాణి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.ముందుగా ఇటీవల స్వర్గస్తులైన టిడిపి సీనియర్ కార్యకర్త పోతినేని వరమ్మ గారికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వరమ్మ గారి స్వగృహంలో జరిగిన దశదిన కార్యక్రమంలో నాయకులు పాల్గొని వరమ్మ గారి కుటుంబ సభ్యులకు సంఘీభావం ప్రకటించారు.












కల్లూరు మండలంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో

# ఓట్ చోరీ సంతకాల సేకరణకు శ్రీకారం

**కల్లూరు అక్టోబర్ 13(జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదేశాల మేరకు ఏఐసిసి, పిసిసి పిలుపు మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కల్లూరు మండల లో ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం శ్రీకారం చుట్టారు. ఓట్ చోరీ సంతకాల సేకరణ లో భాగంగా మండలంలోని లింగాల, ఎర్ర బోయినపల్లి, కిష్టయ్య బంజారా, హనుమా తండా, చెన్నూరు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, బత్తుల రాము, భూక్య శివకుమార్ నాయక్, బానోతు లాల్ సింగ్, జంగం నరసింహారావు, పసుపులేటి శ్రీను, కెవిఆర్ తదితరులతోపాటు పలువురు కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ, బూత్ వారీగా సంతకాల సేకరణ చేపట్టారు. ప్రజల్లో చైతన్యం పెంచుతూ "ఓటు హక్కు పవిత్రమైనది –దాన్ని దోచుకునే కుట్రలను ప్రజలు తిరస్కరించాలి" అనే నినాదాలతో ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,బీజేపీ ప్రభుత్వంప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ, ప్రజల ఓటు హక్కును కబళించేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు.గ్రామస్థాయిలో ప్రజలనుచైతన్య పరుస్తూ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.







## రోడ్డు ప్రమాదంలో ర్యాపిడో బైక్ డ్రైవర్ మృతి

**రాపిడో బైక్ డ్రైవర్‌కు కేంద్ర ప్రభుత్వం 5 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి: వై విక్రమ్**

**ఖమ్మం, (జనంసాక్షి):**
హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రీన్ ల్యాండ్ వైట్ హౌస్ వద్ద 16 టైర్ల లారీ వచ్చి తగిలించడం వల్ల బైక్ రాపిడో డ్రైవర్ ముందగల్ నవీన్ అక్కడే మృతి చెందడం జరిగింది. ఈరోజు ఖమ్మంలో నవీన్ అంత్యక్రియలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ వర్కర్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై విక్రమ్, జిల్లా ఉపేందర్ వారి కుటుంబాన్ని పరామర్శించి కేంద్ర ప్రభుత్వం గిగ్ వర్కర్ల కింద చేసే ఆర్థిక సాయం అయిదు లక్షలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు తిరుపతిరావు, సుదర్శన్, మల్లికార్జు రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

## ఓటు చోరీ కార్యక్రమానికి మద్దతుగా సంతకాల సేకరణ



**పెనుబల్లి, అక్టోబర్ 13(జనంసాక్షి)**
పెనుబల్లి మండలం వి ఎం బంజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఓటు చోరీ కార్యక్రమానికి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన ఓటు చోరీ కార్యక్రమం గురించి ప్రజలకు వివరించి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు,ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోగినేని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేకతోట్టి కాంతయ్య,మిట్టపల్లి కిరణ్ కుమార్,వంగా నిరంజన్ గౌడ్,భూక్య పుల్లయ్య,వంగా వెంకటేశ్వరరావు,బాజీ నాయక్,వినాయక ప్రసాద్,మిద్దె వెంకటేశ్వరరావు, చదరాశిపల్లి రామారావు, భూక్య ప్రసాద్, ముత్తం సత్యం, అంకంరావు, హాము, రాంజ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఐద్వా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, తాజామాజీ వైస్ ఎంపీపీ, జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన - శశిధర్ రెడ్డి**

**వేములపల్లి అక్టోబర్ 13 (జనంసాక్షి):**
జనవరి 25 ,26, 27 ,28 , తేదీలలో హైదరాబాదు లో నిర్వహించనున్న ఐద్వా మహాసభలను విజయవంతం చేసేందుకు చేపట్టిన నిధుల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి, తాజా మాజీ వైస్ ఎంపీపీ, ఐద్వా జిల్లా సహాయకార్యదర్శి పాదూరు గోవర్ధన – శశిధర్ రెడ్డి అన్నారు. సోమ వారం మండల కేంద్రంలో ఐద్వా రాష్ట్ర మహాసభల నిధులసేకరణకార్యక్రమాన్నిచేపట్టారు. ఈసందర్భం గా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల లో రాణిస్తున్న పట్టిక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ లను రెండవ తరగతి పౌరులుగా మాత్రమేచూస్తు న్నారన్నారు. చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. స్థానికసంస్థలఎన్నికలతో పాటు మున్సిపాలిటీలలో మహిళలకు సగం సీట్లు కేటాయించాలనికోరారు, మహిళలపై నిత్యంజరుగుతున్న దాడులను,అఘాయిత్యాలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైయాయని దీనికి కారణం అయిన మద్యం డ్రగ్స్ మారక ద్రవ్యాలు విచ్చలవిడిగా దొరకడం వల్లే యువత చెడు అలవాట్లకు అలవాటుపడి ఈఅఘాయిత్యాలకు పాల్పడు తున్నారన్నారు. ఈకార్యక్రమంలో వేములపల్లి ఐద్వా మండల కార్యదర్శి అని రెడ్డి మాధవి. జిల్లా కమిటీ సభ్యులు శీలం పద్మ, తంగెళ్ల నాగమణి, తదితరులు పాల్గొన్నారు.




## ఓటు చోర్ పై సంతకాల సేకరణను విజయవంతం చేయాలి

**మధిర, అక్టోబర్ 13 (జనం సాక్షి):**
ఓటు చోర్ సంతకాల సేకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ పిలుపునిచ్చారు. సోమవారం మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల గ్రామ శాఖ అధ్యక్షులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బిజెపి ఓటు చోర్ తో ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో అధికారంలోకి రావాలని చూస్తుందని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రంలో కూడా ఓటు చోర్ కు పాల్పడిందని విమర్శించారు. రాత్రికి రాత్రి 60 లక్షల ఓట్లు నమోదు చేసిందని ఆరోపించారు. దీనిని నిరసిస్తూ ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని పట్టణాలు, గ్రామాల్లో ఓటు చోరిపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామంలో 100కు పైగా సంతకాలు సేకరించి రాష్ట్రపతికి, ఎన్నికల కమిషన్కు పంపడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మధిర మండలంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు ,దుంప వెంకటేశ్వర రెడ్డి సేవాదళ్ అధ్యక్షులు ఆదూరి శీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, పగిడిపల్లి దేవిద్, బిట్రా ఉద్దండయ్య, వనమా పిచ్చయ్య, ఓబుల లక్ష్మారెడ్డి, కరివేద రాంబాబు, దూదేకుల జానీ మధిర మండలంలో ని గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కారును ఢీకొన్న బస్సు ఇద్దరికి గాయాలు

**చౌటుప్పల్ అక్టోబర్ 13 (జనంసాక్షి)**
హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై మల్కాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి.ముందు వెళ్తున్న కారును ఓ బస్సు అతివేగంగా వెనుక నుండి వచ్చి బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.స్థానిక పోలీసుల కథనం ప్రకారం వలిగొండ మండలం జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బొంత నరసింహ తన స్నేహితుడు పల్లపు రాజుతో కలిసి కారులో నెల్లూరు నుండి హైదరాబాద్‌కు బయలుదేరారు. సోమవారం ఉదయం 5:40 గంటల సమయంలో వీరు ప్రయాణిస్తున్న కారుని ట్రావెల్ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు వెనుక భాగం నుజ్జునుజ్జు అయింది. కారు నడుపుతున్న బొంత నరసింహ, పల్లపు రాజులకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై బాధితుడు బొంత నరసింహ ఫిర్యాదు మేరకు ఎస్సై ఉపేందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కష్టమైన ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరవచ్చు

## డాక్టర్ మునీర్ అహమ్మద్ షరీఫ్







**వేములపల్లి అక్టోబర్ 13 (జనంసాక్షి):** కష్టమైన ఇష్టపడి చదివితే జీవితంలో తాము కోరుకున్న ఉన్నతశిఖరాలకు సునాయాసంగా చేరుకోవచ్చునని జనయేత్రీ ఫౌండేషన్ ఫౌండర్, డాక్టర్ మునీర్ అహమ్మద్ షరీఫ్ అన్నారు. తెలంగాణ , ఆంధ్రప్రదేశ్, తెలుగు రాష్ట్రాలలో సామాజిక సేవా కార్యక్రమాలతోఎప్పుడూ ముందుండే జనయేత్రి ఫౌండే షన్ తెలంగాణ గ్రూప్ 1 ఫలితాలలో సత్తా చాటి ఉద్యోగాలు పొందినమధ్య తరగతి కుటుంబాలకు చెందిన మట్టిలో మాణిక్యాలు ఏటీఓ జవేరియా, సిటీఓ వెంకటేశ్, లను ఆదివారం జనయేత్రీ ఫౌండేషన్ కార్యాలయంలో శాలువా కప్పి సన్మానించి పూల మాలలువేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జనయేత్రీ ఫౌండర్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు ఉన్నంత లో ఎంతో మందికి ఎన్నో రకాలుగా సహాయం చేయడం, సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుందన్నారు. మిర్యాలగూడకు చెందిన మట్టిలోమాణి క్యాలైన మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఏటీఓ జవేరియా, సిటీఓ వెంకటేశ్ లు గా గ్రూప్ 1 లో ఉద్యోగం పొందారని, కష్టపడి ఉద్యోగంపొందిన వీరునేటి యువతకుఆదర్శంగాఉండాలన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాదని అన్నిఅడ్డంకులను అధిగమించి కష్టమైనప్పటికీ ఇష్టపడి చదివి జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించినఏటీఓ జవేరియా ,సిటీఓ వెంకటేశ్ లు ఇంకో పది మంది కి స్ఫూర్తిగా ఉండాలనే ఉద్దేశంతో ఈ సన్మాన కార్యక్రమం మిర్యాలగూడ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లఈసందర్భంగా సన్మాన గ్రహీతలు ఏటీఓ జవేరియా ,సిటీఓ వెంకటేశ్ లు మాట్లాడుతూ ఎంతో కష్టమైన ప్పటికీ ఇష్టపడి చదివి గ్రూప్ 1లోఉద్యోగం సంపాదించి, మా కలను నెరవేర్చుకున్నామన్నారు. ప్రతి యువత ఒక కళను కని తాము కన్న కళలను సాకారంచేసు కోవడానికికష్టపడి చదవాలని సూచించారు. తన సామాజికసేవాకార్యక్రమా లతోఎంతోమందికి చేయూత నందిస్తూ మరెందరినో ప్రోత్సహిస్తూ మాకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సామాజికవేత్త డా.మునీర్ అహ్మద్ షరీఫ్ ,కి జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలుతెలుపు కుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ అహ్మద్,కార్యదర్శి తాజ్ బాబా,జిల్లా కార్యనిర్వా హక అధ్యక్షులు కొమరోజు యాదగిరి,పోగుల సందీప్, షాహిర్, రఫీ,అవిరేండ్ల.సందీప్,అమీర్,షరీఫ్, ఫహీం, శ్రీనివాస్ రెడ్డి,రాజుగుప్తా,మోయిస్ , సైదులు, సోహైల్, రషీద్, జరీనా,సన తదితరులు పాల్గొన్నారు.



# వర్షం వస్తేనే భయం భయం

- చెరువును తలపిస్తున్న వీధులు
- వృధాప్రాయాసగా మిగిలిన పది లక్షల వ్యయంతో నిర్మించిన డ్రైనేజ్ నిర్మాణం
- ముందు చూపులేని డ్రైనేజీ నిర్మాణం
- ఇంత పెద్ద సమస్యను పట్టించుకోని అధికార ఘనం
- ఇండ్లలోకి సంపుల్లో బాత్రూంల్లోకీ చేరుతున్న మురికి నీరు



**పెన్ పహాడ్ అక్టోబర్ 13 (జనంసాక్షి) :** వర్షం వస్తుందంటేనే ఆ గ్రామ ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనాన్ని గడుపుతున్నారు. వర్షపు నీటితో అతలాకుతలమై ముంపు ప్రాంతాలు మూసుకుపోవడంతో వరద నీటి నిల్వతో మురికి కూపాలుగా మారిన ప్రదేశాలను చూసి భయపడు తూ జీవనం సాగిస్తున్నారు. దోమలు విపరీతంగా వ్యాప్తి చెంది వీష జ్వరాలు వ్యాప్తి చెందుతాయేమోనని భయాందోళనకు గురవుతున్నారు. ఈ సంఘటన ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాదు మండల పరిధిలోని లింగాల గ్రామంలో చోటుచేసుకుంది ప్రతిరోజు కురుస్తున్న వర్షపు నీరు నిల్వ ఉండటంతో వీధులు జలమయంగా మారి చెరువులను తలపిస్తున్నాయి వాటి గుండా ప్రయాణించాలంటేనే ప్రయాణికులు, బాటసారులు, గ్రామ ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారంటే అతిశయోక్తి కాదు మరి ముఖ్యంగా ప్రధాన గ్రామంలోని కి వెళ్లే సిసి రోడ్డు మోకాలు లోతు వర్షపు నీటితో నిండి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి ఈ రహదారి వెంట ప్రయాణం చేస్తున్న స్థానికులు ఈ మురికి కూపంలో పడి అనేక మార్లు గాయాలైన సంఘటనలు చోటుచేసుకున్నాయి ముంపు ప్రాంతాలను కొందరు వారి స్వార్థం కోసం మూసివేయడంతో వర్షపు నీరు వెళ్లే మార్గం లేక ఒక్కచోటనే చేరి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి కాగా గత ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాల నుండి మాజీ సర్పంచ్ ఇంటి వరకు ప్రణాళిక లేకుండా పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన డ్రైనేజ్ కాలువ నిరుపయోగంగా బూడిదలో పోసిన పన్నీరుగా మారింది ఈ వర్షం నీరు సుమారు 50 గృహాల్లోకీ, సంపుల్లోకి, బాత్రూంలోకి చేరి స్థానిక ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారింది ఈ మోకాలు లోతు నీళ్లలో బయటికి వెళ్లలేక ఇంట్లోనే ఉండలేక స్థానిక ప్రజలు అవస్థలు పడుతున్నారు కనకదుర్గమ్మ దేవాలయం వద్ద సిసి రోడ్డుపై కూడా వర్షపు నీరు నిలిచి గుంతల మయంగా మారి అసలు గ్రామంలోకి వెళ్లాలంటేనే ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులు రహదారి కనిపించక గ్రామాన్ని తిట్టుకుంటూ వెళ్తున్నారు

అదేవిధంగా మేడారం వైపు వెళ్లే రహదారి ఈ వర్షపు నీటికి గుంతల మాయంగా మారి కనిపించని గుంతలతో ప్రయాణికులు ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు సమస్య ఇంత విపరీతంగా ఉన్నప్పటికీ అధికార ఘనం పట్టించుకోకపోవడం ప్రతిరోజు ప్రచార మాధ్యమాల్లో ప్రచారం అవుతున్నప్పటికీ ఉన్నతాధికారులు కనీసం ఆ గ్రామాన్ని సందర్శించకపోవడం పలువురిని విస్మయానికి గురిచేస్తుంది

ఈ గ్రామ ప్రజల అవస్థలు అధికారులకు పట్టవా అని పలువురు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు దీనికి తోడు కొందరు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశవాహులు సోషల్ మీడియాలో ఇష్టం వచ్చిన రీతిలో పోస్ట్ చేస్తూ ఈ సమస్యను నేను పరిష్కరిస్తానంటే నేను పరిష్కరిస్తానని మాటలకే పరిమితం అవుతున్నారు.

తప్ప ఈ సమస్యను పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు ఇప్పటికైనా ఈ సమస్యను మండల, జిల్లా ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్ సందర్శించి సమస్యను పరిష్క రించాలని గ్రామస్తులు కోరుతున్నారు...



## రాష్ట్ర టీజీవో నేతకు సన్మానం

కారేపల్లి (జనంసాక్షి): రాష్ట్ర టీజీవో కార్యవర్గ సభ్యులు శేషప్రసాద్ ను కారేపల్లి జూనియర్ కళాశాలలో సోమవారం సన్మానించారు. కారేపల్లి జూనియర్ కళాశాలలో లైబ్రేరియన్ గా పని చేస్తున్న శేషప్రసాద్ టీజీవో కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అయనన కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈసందర్భంగా శేషప్రసాద్ మాట్లాడుతూ ఆధ్యాపకులు, ఉద్యోగ సమస్యల పరిష్కారంకు యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరానున్నట్లు తెలిపారు. తనను రాష్ట్ర కార్యవర్గంలో ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరి కృతజ్ఞతలు తెలిపారు.

# చెరువు తలపిస్తున్న అంతర్గత రహదారి

## మాదారం సైడ్ కాలువలు లేక అవస్థలు



కారేపల్లి (జనంసాక్షి): సైడు కాలువలు లేక అంతర్గత రహదారులపై వర్షం నీరు నిలిచి చెరువులను తలపిస్తున్న ఘటన కారేపల్లి మండలం మాధారంలో కనిపిస్తుంది. మాధారం గ్రామంలో అంతర్గత రహదారులు సీసీ రోడ్లుగా మారినా వాటికి సైడు కాలువలు నిర్మించలేదు. దీంతో మాధారం బద్రాయి సెంటర్ నుండి గోవింద్‌తండా వెళ్ళు దారిపై వర్షపు నీరు నిలిచి పాదచారులు, వాహన దారులకు ఇబ్బందులు కల్గిస్తుంది. రోడ్డుపై నిలిచి నీరు ఇండ్లలోకి వెళ్తుండటంతో ఆప్రాంత నివాసులు ఇండ్లలోకి నీరు రాకుండా ఇండ్ల చుట్టు మరం పోసుకోవల్సిన పరిస్థితి కనిపిస్తుంది. గ్రామంలో సైడు కాలువలు నిర్మించాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్ని సారు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అంగన్వాడి టీచర్ల హెల్పర్ల సంఘం సిఐటియు జిల్లా అధ్యక్షురాలుగా బొలిశెట్టి భాస్కరమ్మ



పెన్ పహాడ్ అక్టోబర్ 13 (జనంసాక్షి) : మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ బొలిశెట్టి భాస్కరమ్మ సూర్యాపేట జిల్లా అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల సంఘం సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన మహాసభలో రాష్ట్ర కార్యదర్శి పి జయలక్ష్మి సమక్షంలో ఆమె ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా భాస్కరమ్మ మాట్లాడుతూ.. అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు సమస్యల కోసం నిరంతరం పోరడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. యూనియన్ బలోపేతం కొరకు అందరూ సహకరించాలని అంగన్వాడి టీచర్లను హెల్పర్లను కోరారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎంపిడిఓ సుధీర్ కుమార్

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 13 (జనంసాక్షి):** రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో స్థానిక అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఓ సుధీర్ కుమార్ అధికారులకు ఆదేశించారు. ఎప్పటికప్పుడు స్థానికంగా సమాచారాన్ని సేకరించాలని పరిస్థితులను అంచనా వేసుకోవాలని వర్షాల కారణంగా అధికారులు అలసత్వం వహించరాదన్నారు. లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఎంతటి భారీ వర్షాలు వచ్చినా ప్రాణ, ఆస్తి, పశు సంపదకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. భారీ వర్షాలకు తండాల్లోకి నీరు చేరిన విషయాన్ని తెలుసుకున్న ఎంపిడిఓ సోమవారం కొండమల్లేపల్లి పట్టణంతోపాటు



మండల పరిధిలోని గౌరికుంట తండా గ్రామంలో సందర్శించి గ్రామ ప్రజలతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎవరు అధర్య పడొద్దని వర్షాలు మొత్తం తగ్గాక పరిస్థితిని అంచనా వేసి భవిష్యత్తులో వర్షపు నీరు ఇండ్లలోకి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో తండావాసుల్లో వర్షాకాలంలో వరదలు ఇండ్లలోకి చేరకుండా వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారివెంట తహసిల్దార్ నరేందర్, ఆర్ఐ శ్రీనివాస్, ఇరిగేషన్ ఏఈలు, పంచాయతీ సెక్రటరీ డాకు నాయక్, స్థానిక అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# కేసు నమోదు

**చౌటుప్పల్ అక్టోబర్ 13 (జనంసాక్షి)** మండల పరిధిలోని లక్కారం గ్రామంలో గోపనబోయిన పెంటయ్య బావి వద్ద కొందరు వ్యక్తులు అక్రమంగా ఒక ఎద్దును చంపి మాంసం కోస్తుండగా సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన గోపనబోయిన నరేష్ చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.నిందితులుగా ఎస్కే జహంగీర్,ఎండీ మిదారితో పాటు మరికొందరిని గుర్తించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అజయ్ భార్గవ్ తెలిపారు.

## సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం సిడిపిఓ ఖతీజ

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 13 (జనంసాక్షి):** మాతా శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ముందు కెళ్తోందని ఇందుకోసం యేటా పోషణ్ అభియాన్ పేరిట మాసోత్సవాలను నిర్వహిస్తుందని సిడిపిఓ ఖతీజ అన్నారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులపై మండల కేంద్రంలోని కొండలపహాడ్ రైతు వేదిక నందు సోమవారం అంగన్వాడి టీచర్ల సమక్షంలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత గురించి తల్లులకు అవగాహన కల్పించారు. గర్భిణీ బాలింతలలో పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు స్థానిక ఆహార పదార్థాలు, ధాన్యాలు చిరుధాన్యాల వినియోగము ప్రోత్సహించేందుకు తల్లులకి అవగాహన ఉండాలన్నారు. అనంతరం గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. పిల్లలకు వెల్ బేబీ షో నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగేశ్వరరావు, మెడికల్ ఆఫీసర్ ఉషారాణి, ఏపిఎం యాదయ్య, ప్రాజెక్టు సూపర్వైజర్ల సిబ్బంది హెల్త్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

## రైతులకు టార్పాలిన్ల పంపిణీ చేసిన చైర్మన్,వైస్ చైర్మన్

**రామన్నపేట, అక్టోబర్ 13 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో సోమవారం రైతులకు టార్పలిన్ల ను మార్కెట్ కమిటీ చైర్మన్ బీమ్ భూక్య నాయక్, వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మార్కెట్ కు ధాన్యం తెచ్చిన ప్రతి రైతుకు టార్పాలిన్ పట్టాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అకాల వర్షాలు కురుస్తున్నందున రైతులు ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ కమిటీలో 1200 టార్పాన్లు అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులు అధికారులను సంప్రదించి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, ఎండి జమిరుద్దీన్, గోదాసు పృధ్వీరాజ్, ఎండి అక్రమ్, కూనూరు కృష్ణ, సాల్వేర్ లింగం, , రవి,



రాపోలు ఉపేందర్, కొండం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఆంజనేయ స్వామి మాలాధారణ పోస్టర్ ఆవిష్కరణ



కొండమల్లేపల్లి **అక్టోబర్ 13 (జనంసాక్షి)** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని దుర్గా నగర్ లో హనుమాన్ దేవాలయంలో సోమవారం హనుమాన్ శక్తి జాగరణ సమితి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి మాలాధారణ పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ శక్తి జాగరణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేశ్వరం శివయ్య చారి గురుస్వామి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వట్టిపల్లి ఆంజనేయులు గురుస్వామి, హనుమాన్ శక్తి జాగరణ సమితి పట్టణ అధ్యక్షులు భూతరాజు దాసు గురుస్వామి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకుల రవి గురుస్వామి, హనుమాన్ శక్తి జాగరణ సమితి మండల అధ్యక్షులు భూతరాజు ఆంజనేయులు గురుస్వామి, భూతరాజు భరత్ కుమార్, హనుమాన్ శక్తి జాగరణ సమితి మండల ప్రధాన కార్యదర్శి బోడ శివ గురుస్వామి, సత్తయ్య స్వామి, భూతరాజు సైదులు, భూతరాజు ఆంజి, కందుల వెంకట్ రెడ్డి, రేడియం ఆంజి, లచ్చిరాం, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం సర్వసభ్య సమావేశం

## ఆలేరు మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్

**భువనగిరి, అక్టోబర్ 13 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘము ఆలేరు మండల 16 గ్రామాల సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్, కార్యదర్శి జీవులికపల్లి సత్యనారాయణ, కోశాధికారి కొరుటూరి బిక్షపతి, గౌరవ అధ్యక్షులు గంగాధరి ఇస్తారి, మరియు మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.మండల కమిటీకి గ్రామ కమిటీలకు సన్మానాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం(టి ఆర్ కే ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం, రాష్ట్ర వృత్తి దారులప్రధాన కార్యదర్శి గంగాదరి జంగయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా కోశాధికారి తాడూరి ఆంజనేయులు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాడూరి వెంకటేశం, రాష్ట్ర కుమ్మర సంఘం నాయకులు గుమ్మిడేల్లి రమేష్, ఉద్యోగ విభాగం జిల్లా అధ్యక్షులు తాడూరి సత్యం, జిల్లా ప్రచార కార్యదర్శి గుమ్మిడేల్లి భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు దొమ్మాటి మహేష్, తాడూరి బాల శంకర్

, విట్టల్, తాడూరి రాజ్ కుమార్, చిన్నగారి బలరాం, బొడ్డుపల్లి సైదులు , కుమ్మర సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు జివిలికపల్లి వెంకటేష్, కుమ్మర సంఘం 17 మండలాల ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సర్వసభ్య సమావేశం ను విజయవంతం చేశారు.



# అంగన్వాడి టీచర్‌కు మెమో జారీ

**కమ్మర్పల్లి 13 అక్టోబర్(జనంసాక్షి)** మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లోని కోడిగుడ్లను కిరణ షాపులో విక్రయిస్తున్న విషయాన్ని జనంసాక్షి దిన పత్రికలో ప్రచురితమైన కదనానికి సిడిపిఓ స్వర్ణలత సోమవారం విచారణ చేయగా అంగన్వాడి సెంటర్ లోని కోడిగుడ్లు లబ్ధిదారులు కానటువంటి వారికి ఇవ్వడం జరిగిందని విచారణలో స్పష్టం అవడంతో అంగన్వాడీ టీచర్ కు మేము జారీ చేయడం జరిగింది.మరియు శాఖా పరమైన చర్యలకు ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా వివరాలు వెల్లడించడం జరిగిందన్నారు.

